## ٣ - بَابُ وُجُوهِ الإِحْرَامِ وَصِفَتِهِ

## ఇహ్రామ్ రకాలు - వాటి గుణాలు

(٥٩٢) عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهَا قَالَتْ: خَرَجْنَا مَعَ رَسُولِ اللّٰهِ ﷺ عَامَ حَجَّةِ الْوَدَاعِ، فَمِنَّا مَنْ أَهَلَّ بِعُمْرَةٍ، وَمِنَّا مَنْ أَهَلَّ بِحَجٍّ وعُمْرَةٍ، وَمِنَّا مَنْ أَهَلَّ بِحَجٍّ، وَأَهَلَّ رَسُولُ اللّٰهِ ﷺ بِالْحَجِّ، فَأَمَّا مَنْ أَهَلَّ بِعُمْرَةٍ فَحَلَّ عِنْدَ قُدُوْمِهِ، وَأَمَّا مَنْ أَهَلَّ بِحَجٍّ، أَوْ جَمَعَ بَيْنَ الْحَجِّ وَالْعُمْرَةِ، فَلَمْ يَحِلُّوْا حَتَّى كَانَ يَوْمُ النَّحْرِ. مُتَّفَقٌ عَلَيْهِ.

592. హజ్రత్ ఆయిషా (ర.అన్హా) కథనం : మేము దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) తో కలసి హజ్జతుల్ విదా (అంతిమ హజ్‌యాత్ర)కై బయలు దేరాము. మాలో కొంతమంది ఉమ్రా కొరకు 'తల్బియా' చెప్పారు. కొంతమంది హజ్ మరియు ఉమ్రాల కోసం 'తల్బియా' పలికారు. మరికొంతమంది హజ్ కొరకు 'లబ్బైక్' చెప్పారు. దైవప్రవక్త (సఅసం) కేవలం హజ్ కొరకు 'తల్బియా' పలికారు. ఉమ్రా కోసం 'తల్బియా' పలికిన వారు 'ఇహ్రామ్' నిబంధనల నుంచి విముక్తులైపోయారు. హజ్ కోసం లబ్బైక్ నినాదాలు చేసినవారు, హజ్ మరియు ఉమ్రాల కోసం లబ్బైక్ పలికినవారు ఖుర్బానీ దినం వచ్చే వరకూ 'ఇహ్రామ్' కు కట్టుబడే ఉన్నారు. (బుఖారీ, ముస్లిం)

### సారాంశం

హజ్ మూడు రకాలని ఈ హదీసు ద్వారా విదితమవుతోంది: (1) హజ్జె ఖిరాన్ (2) హజ్జె తమత్తు (3) హజ్జె ఇఫ్రాద్. ఈ మూడింటిలో శ్రేష్ఠమైన హజ్ ఏది? సాధారణంగా హజ్జె ఖిరాన్‌ను హనఫీలు, అహ్లె హదీసువారు శ్రేష్ఠమైన హజ్‌గా భావిస్తారు. ఎందుకంటే పవిత్రుడైన అల్లాహ్

తన ప్రియప్రవక్త (స)కై ఈ హజ్‌నే ఇష్టపడ్డాడు. ఈ హజ్ కాస్త శ్రమతో కూడుకున్నది కూడా అల్లామా ఇబ్నె ఖయ్యిమ్ (రహ్మ.లై) 'జాదుల్ మఆద్'లో దీనిపై ఉత్తమమయిన చర్చ జరిపారు. అయితే ఇమామ్ అహ్మద్, ఇమామ్ మాలిక్‌లు హజ్జె తమత్తును అత్యుత్తమమయిన హజ్‌గా భావిస్తున్నారు. ఈ హజ్ సౌలభ్యంతో కూడుకున్నది. ఒకానొక సందర్భంలో దైవప్రవక్త (స) 'ఈ హజ్‌కై సంకల్పించుకుంటే బావుండేదే'! అని చెప్పారు కూడా. అల్లామా షౌకానీ దృక్పథం కూడా ఇదే. మరికొంతమంది హజ్జె ఇఫ్రాద్‌ను శ్రేష్ఠ మయినదిగా పేర్కొన్నారు. అయితే ప్రబల నిదర్శనాల దృష్ట్యా చూస్తే ఈ మూడింటిలో మొదటిదే అత్యుత్తమ మయినదిగా చెలామణీ అవుతోంది.

## 4వ అధ్యాయం

## ఇహ్రామ్ తత్సంబంధిత విషయాలు

## ٤ - بَابُ الْإِحْرَامِ وَمَا يَتَعَلَّقُ بِهِ

593. హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (రజి) ఉల్లేఖనం: దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మస్జిద్ సమీపంలో తప్ప 'లబ్బైక్' నినాదం చేయలేదు.

(బుఖారీ, ముస్లిం)

(٥٩٣) عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُمَا قَالَ: مَا أَهَلَّ رَسُولُ اللّٰهِ ﷺ إِلاَّ مِنْ عِنْدِ الْمَسْجِدِ. مُتَّفَقٌ عَلَيْهِ.

**సారాంశం**

ఇక్కడ మస్జిద్ అంటే 'జుల్ హులైఫా' స్థానం అని భావం. దైవప్రవక్త (స) 'బైదా' అనే స్థలంలో ఇహ్రామ్ కట్టుకున్నారని కొంతమందికి కలిగిన అపోహను దూరం చేయడానికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ఈ విధంగా అన్నారు. ఆయన (స) మూడుసార్లు 'లబ్బైక్' నినాదం చేసినట్టు హదీసులలో వచ్చింది. ఆయన (స) మస్జిద్‌లో ఉండగానే - రెండు రకతుల నమాజ్ చేసి - లబ్బైక్ పలికారని కొన్ని ఉల్లేఖనాలలో ఉండగా, 'బైదా' శిఖరానికి చేరుకుని అక్కడినుంచి లబ్బైక్ అని ఎలుగెత్తి చాటారని మరికొన్ని ఉల్లేఖనాలలో ఉంది. హదీసులలో పరస్పర వ్యాఘాతం పైకి కనిపిస్తున్నప్పటికీ వాటి మధ్య ఈ విధంగా సమన్వయం చేయబడింది - ఆయన (స) మస్జిద్‌లోనే ఇహ్రామ్ కట్టుకున్నారు. ఆ దృశ్యాన్ని చూచినవారు ఆ స్థితిని మాత్రమే వర్ణించారు. అయితే ఆయన (స) బయటికి వచ్చి ఒంటెపై కూర్చుని బిగ్గరగా లబ్బైక్ నినాదం చేసినపుడు ఆ దృశ్యాన్ని చూచినవారు, దైవప్రవక్త (స) ఇప్పుడే ఇహ్రామ్ దీక్షబూనారని తలపోశారు. ఇక కాస్త ముందుకు వెళ్ళాక - 'బైదా' స్థలంలో ఆయన (స) లబ్బైక్ పలకటం విన్న ప్రజలు, బహుశా దైవప్రవక్త (స) ఇక్కడే ఇహ్రామ్ దీక్షబూని ఉంటారని భావించారు. ఎవరు, ఎప్పుడు, ఎక్కడ ఈ దృశ్యాన్ని చూచారో వారు ఆ స్థితిని యధాతథంగా చిత్రీకరించారు. అందువల్ల ఈ హదీసులలో వైరుధ్యం కనబడుతోంది.

594. ఖల్లాద్ బిన్ సాయిబ్ తన తండ్రి నుంచి గ్రహించిన హదీసు ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)

(٥٩٤) وَعَنْ خَلاَّدِ بْنِ السَّائِبِ، عَنْ أَبِيهِ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُ، أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ